

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,20 జులై 2025

8 పేజీలు


## ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం..
# పర్యావరణాన్ని కాపాడుకుందాం

**- స్వచ్ఛాంధ్ర వైపు అడుగులు వేద్దామని నినదించిన మంత్రి కందుల దుర్గేష్**




**పెరవలి,మేజర్‌న్యూస్** : పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆరోగ్యకర జీవన విధానానికి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని మంత్రి కందుల దుర్గేష్ ప్రజానీకానికి పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం ప్రతి నెలా 3వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒక్కో థీమ్‌తో ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్న నేపథ్యంలో జులై నెల 3వ శనివారం ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరమని తెలుపుతూ ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేద్దామన్న నినాదంతో కార్యక్రమం చేపట్టింది. ఈసందర్భంగా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు గ్రామంలో జూలై 19వ తేదీ శనివారం మంత్రి కందుల దుర్గేష్ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. కానూరు పంచాయతీ కూడలిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ మానవహారం నిర్వహించారు.చెత్తనిర్వహణను కట్టుదిట్టంగా నిర్వహించి పర్యావరణాన్ని కాపాడతామని, పర్యావరణానికి ముప్పు తెచ్చే ప్లాస్టిక్‌ను వినియోగించమని,ప్రతిరోజూ స్వచ్ఛత కోసం కొంత సమయం కేటాయిస్తామని మంత్రి దుర్గేష్ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలు బాధ్యతగా పర్యావరణ రక్షణకు నడుం బిగించాలని సూచించారు. ఈసందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రజలు, అధికారులతో కలిసి పలు స్లోగన్స్ చేశారు.ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం, రిఫ్రిజిరేటర్,ఏసీలు తదితర వస్తువుల వినియోగం వల్ల వెలువడే వాయువులతో ఓజోన్ పొరకు విచ్ఛిన్నం ఏర్పడి పర్యావరణానికి హాని కలుగుతున్న నేపథ్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి క్రమక్రమంగా అంతం చేద్దామని అన్నారు. తద్వారా మన గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి సమష్టిగా కృషిచేయాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రజలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొర ప్రయోజనాలను వివరించారు. గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ గురించి అర్థమయ్యేలా వివరించారు. ఇంట్లోని చెత్తా చెదారాన్ని బయట వేసే క్రమంలో భూమిలో కరగని ప్లాస్టిక్‌ను వేరు చేద్దామని పిలుపునిచ్చారు.

- తరువాయి 2లో..

## జనసంద్రంగా
# వాడపల్లి వెంకన్న క్షేత్రం

- వాడపల్లిలో భక్తులకు మెరుగైన వసతులు
- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే బండారు





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్**: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి ఆలయం శనివారం భక్తజన సంద్రంగా మారింది. 7శని వారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. ఆలయ ఆవరణ అంతాభక్తుల గోవిందనామస్మరణతో ప్రతిధ్వనించింది. భక్తులకు ఇబ్బందులు లేకుండా చేసిన ఏర్పాట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరిశీలించారు. వాడపల్లిలో దర్శనం కోసం భక్తులు పడుతున్న ఇబ్బందులు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దేవస్థానం ఇటీవల క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు పలు సౌకర్యాలు ఏర్పాటు చేసింది. ఎమ్మెల్యే ఆలయ అధికారులతో కలసి క్యూలైన్లఏర్పాటు,

- తరువాయి 2లో..

## అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం మరియు ఉద్యానవనం ఏర్పాటు



**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

**కాకినాడ,మేజర్‌న్యూస్** : ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజులపాటు కఠోర దీక్ష చేపట్టి, ఆత్మ బలిదానం చేసిన పొట్టి శ్రీరాములు స్మారకంగా 58 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు.శనివారం కాకినాడ జగన్నాథపురం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద యంగ్ మెన్స్ వైశ్య అసోసియేషన్, కాకినాడ ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు ఆధ్వర్యంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబును సన్మానించారు.ఈసందర్భంగా కొండబాబు మాట్లాడతూ వచ్చే జయంతి నాటికి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ నిర్మాణం పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చూస్తుందని, అమరావతిలోనే మెమోరియల్

- తరువాయి 2లో..

## పాత్రికేయుల పిల్లల్లో విద్యా ప్రతిభకు...
# సహకారం అవసరం

**- జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు,సూర్యపేపర్ బ్యూరో కొమ్మన సతీష్**





**కాకినాడ,మేజర్‌న్యూస్** : ఇటీవల నూజివీడు ఐఐటీలో సీటు సాధించిన వినీల్‌తో శనివారంసీనియర్ జర్నలిస్ట్ కొమ్మన సతీష్ కేక్‌కట్ చేయించి, సాలువా కప్పి అభినందించారు.అంతేగాక వినీల్ ఉన్నత చదువుల కోసం రూ.6,000 లు సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాక్షి టీవీ వీడియో జర్నలిస్ట్ రమణ కుమారుడు వినీల్ నూజివీడు ఐఐటీలో సీటుసాధించడం గొప్ప విజయం అని,ఈవిజయం ఎంతో ఆనందం, స్ఫూర్తిదాయకమన్నారు.తోటి పాత్రికేయుల పిల్లలు విద్యలో నైపుణ్యంవంతమైన

- తరువాయి 2లో..

## ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించాల్సిన
# బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది..



**జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ పిలుపు**

**అమలాపురం,మేజర్‌న్యూస్**:ప్లాస్టిక్‌కాలుష్యాన్ని నియంత్రించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని,ఆ దిశగా పౌరులు చైతన్యవంతులు కావాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.శనివారం స్వచ్ఛందస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రైతు బజార్ నిర్వహణ అంశాలు మరియు ప్లాస్టిక్‌కు బదులు ఇతర ప్రత్యామ్నాయ సంచులు వినియోగం షాపును ఆయన పరిశీలించారు. అనంతరం ప్లాస్టిక్

- తరువాయి 2లో..

## ఎరువుల సరఫరా పంపిణీపై నిఘా విస్తృతం చెయ్యాలి

**- ఎరువుల వినియోగం సక్రమంగా జరగాలి -కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : రైతులకు ఎరువుల పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సమర్థత ఉండాలనే దృష్టితో తూర్పుగోదావరి జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.శనివారం రాజానగరం మండలంలోని తోకాడ, భూపాలపట్నం సహకార సంఘాల కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్, అక్కడి పరిస్థితులను పరిశీలించి అధికారులకు,సిబ్బందికి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. రికార్డులు నిర్వహణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాకు కేటాయించబడిన ఎరువుల సరఫరా విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 50శాతం ప్రభుత్వ రంగం,50శాతం ప్రైవేటు రంగం ద్వారా పంపిణీ జరగాలని స్పష్టంచేశారు.ఒక ఎకరానికి

- తరువాయి 2లో..

## ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంగణము నందు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం



**కాకినాడ, మేజంన్యూస్** : శ్రీ సత్యదేవ ప్రింటింగ్ క్లస్టర్ అసోసియేషన్, ఎ.పి.ఐ.ఐ.సి., రమణయ్యపేట, ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంగణము నందు శనివారం రోజున స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగంగా పరిసర ప్రాంతాల్ని శుభ్రము చేసి మొక్కలు నాటడం జరిగింది. ఎ.పి.ఐ.ఐ.సి. జోనల్ మేనేజర్ ఎ.రమణారెడ్డిచే ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించాలని అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భముగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సి.హెచ్. గణపతి మాట్లాడుతు మనం పనిచేస్తున్న పరిసర ప్రాంతాలు పరిశుభ్రముగా ఉన్నట్లు అయితే మానసికంగా, ఉత్సాహంగా ఉండి పనిమీద శ్రద్ధ పెరుగుతుంది అని చెప్పడం జరిగింది. శ్రీ సత్యదేవ ప్రింటింగ్ క్లస్టర్ మేనేజింగ్ డైరెక్టర్ కోరుమిల్లి బాలప్రసాద్ ఈ ప్రాంతంలో మురుగునీటి పారుదల వ్యవస్థ కొద్దిగా ఇబ్బందికరంగా ఉండి, నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడం ద్వారా కొంత అశుభ్రత వాతావరణాన్ని కలుగచేస్తుంది అని దీనిపై జనరల్ మేనేజర్, జోనల్ మేనేజర్ దృష్టిసారించి సమస్యను పరిష్కరించవల సిందిగా విన్నవించినారు.ఈ కార్యక్రమములో జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ సి.హెచ్.గణపతి మరియు సిబ్బంది, ఎ.పి.ఐ.ఐ.సి. జోనల్ మేనేజర్ ఎ.రమణారెడ్డి, ఎ.పి.ఐ.ఐ.సి. డిప్యూటీ జోనల్ మేనేజర్ పద్మజాదేవి మరియు సిబ్బంది, శ్రీ సత్యదేవ ప్రింటింగ్ క్లస్టర్ మేనేజింగ్ డైరెక్టర్ కోరుమిల్లి బాలప్రసాద్,జాయింట్ మేనేజింగ్డైరెక్టర్ జి.వి.ఆర్.మూర్తి, డైరెక్టర్లు కాల ఉదయప్రకాష్, కె.జానకిరామ్, ఈతకోట ప్రసాద్, కె.సత్యప్రసాద్ మరియు సిబ్బంది,పరిశ్రమ ప్రాంత పారిశ్రామికవేత్తలు పాల్గొనడం జరిగింది.

## ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది..

మొదటిపేజి తరువాయి

కాలుష్యం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నియంత్రణ చర్యలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత ఆరు మాసాలుగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం మరింత ఉత్సాహంగా సాగుతోందన్నారు.ప్రతి నెల మూడవ శనివారాన్ని ఈకార్యక్రమానికి కేటాయిస్తున్నారనీ, ప్రతిసారి ఒకకొత్త ఇతివృత్తంతో ప్రజలలో అవగాహన పెంచేవిధంగాదీనిని కొనసాగిస్తు న్నారన్నారు.తాజాగా జూలైనెల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమం "ప్లాస్టిక్ కాలుష్యం అంతం "అనే ఇతి వృత్తంతో స్వర్ణాంధ్ర-2047"లక్ష్యాన్ని చేరుకో వడంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ప్రతికార్యక్రమం ప్రేరణాత్మకంగా ఉండేందుకుప్రత్యేకమైనఇతివృత్తాన్ని తీసుకుంట న్నామని తెలిపారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడమే లక్ష్యంగా ముందుగా ప్రతి కార్యాలయం సంస్థలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టడంజరిగిందన్నారు. సర్క్యులర్ ఎకానమీ సాధించాలంటే ఈ-వేస్ట్ సేకరణ, సరైన రీసైక్లింగ్ చాలా అవసరమన్నారు. జిల్లా యంత్రాంగం ప్రజా ప్రతినిధులు విద్యార్థులు,యువతతోపాటు ఎన్జీవోలు,కార్పొరేట్ సంస్థలు స్వచ్ఛందంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యర్థాల రీసైకిలింగ్ అనేనినాదంప్రతీపౌరునిప్రేరేపించేలా ఉండాలని, ఈకార్యక్రమంద్వారా ఒకవైపు పర్యావరణాన్ని కాపాడుతూనే, మరోవైపు ఆధునిక సాంకేతికత, ఉత్పత్తుల వ్యర్థాల నిర్వహణకు సమర్థమైన పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కేవలం ఒకరోజు కార్యాచరణ కాదనీ, ఇదిమంచి ఆలోచనతో జీవనశైలిలో మార్పుకు నాంది పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతీఒక్కరూ మనస్ఫూర్తిగా స్వీకరించి, స్వర్ణాంధ్ర లక్ష్యసాధనలో భాగస్వాములవ్వాలని ఆకాంక్షించారు.ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణపై విస్తృత ప్రచారం గావించడంతోపాటు వివిధపరిశు భ్రత అంశాలను ప్రామాణికంగా తీసుకుని ప్రతిష్టాత్మకంగా ప్రతి నెలా మూడోశనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందనీ, ప్రతి ప్రాంతాన్ని పరిశు భ్రంగా ఉంచడమే లక్ష్య మని ఇందులో ప్రతి పౌరుడు భాగస్వామి అయ్యేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్కు బదులు ఇతర ప్రత్యా మ్నాయ సంచులను తప్పని సరిగా వినియోగించి ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించాలన్నారు. కూరగాయలు పండించే రైతులకు సరసమైన గిట్టు బాటు ధరలు లభించడం తోపాటు వినియోగదారుల కు తాజాగా అందుబాటు ధరలలో కూరగాయలు విక్రయించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక సామాజిక సేవా కార్యక్రమం రైతు బజారని వెల్లడించారు.రైతు బజార్ నందు రైతులతో ఆయన ముచ్చటిస్తూ కూరగాయలు ఎక్కడ పండిస్తున్నారు ఏసమయానికి రైతు బజార్కి వస్తున్నది విక్రయ లావాదేవీలు రైతుబజార్ ఫంక్షన్లపై ఆరా తీశారు. కూరగాయలు నిత్యవసర వస్తువుల నాణ్య తలను ఆయన స్వయంగా పరిశీలించారు.రైతులు తమ ఉత్పత్తులను మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా వినియోగదారులకు విక్రయించడంలో సహాయం చేయడం రైతు బజార్ యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. రైతు బజారును సాంప్రదాయ మార్కెటింగ్ మార్గంలో అటు ఉత్పత్తిదారులకు ఇటు వినియో గదారులకు మేలు జరిగేలా సమన్వయంతో నిర్వహించేలా ఎస్టేట్ అధికారి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రతిషాప్ ముందు ధరల సూచిక పట్టికలను ప్రదర్శించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్శాఖ అధికారిని కే.విశాలాక్షి, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, ఎస్టేట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## చాతుర్మాస్య విజయానికి చిన్నారి పూజలు పూజలు



**కాకినాడ,జూలై19** : భాగ్యనగర్లో ఆదివారం నుండి ఉత్తరాది మఠాధి పతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ నిర్వహించనున్న 30వ చాతుర్మాస్య దీక్ష పూజా కార్యక్రమాలు విజయవంతంగా జరగాలంటూ చిన్నారి యాతగిరి రఘోత్తమ ఆచార్ శనివారం సాయంత్రంప్రత్యేకపూజలు నిర్వహించారు సెప్టెంబర్ 7వరకు స్వామీజీ చాతుర్మాస్య పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరగాలని అందుకుమూల రామదేవులు మరియు సత్య ప్రమోద తీర్థులు ఆశీర్వచనం అందించాలంటూ భగవంతుణ్ణి ప్రార్థించారు ఈసందర్భంగా శ్రీ సత్య ప్రమోద శ్రీ సత్యాత్మ తీర్థతైల వర్ణ చిత్రపటాన్ని చేత పట్టుకొని సత్యదేవ మందిర ప్రాంగణంలో ప్రదక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాడు ఈ కార్యక్రమంలో యాతగిరి మద్వేష్ మౌనిక అమూల్య రుక్మిణి దీక్షితతో పాటు పరశురామ్ తుంగమణి పాల్గొన్నారు స్వామీజీని ఈనెల దర్శించుకోవడానికి తాము వెళ్తున్నామని గురువుల పాదపూజ మరియు ముద్ర ధారణ చేసుకుంటున్నట్లు మద్వేష్ తెలిపారు

## అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం మరియు ఉద్యానవనం ఏర్పాటు

మొదటిపేజి తరువాయి

కూడా ఏర్పాటుచేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొట్టి శ్రీరాములు స్మారక ఉద్యానవనం ఏర్పాటుకు ఏడున్నర ఎకరాలు కేటాయించడం జరిగిందన్నారు.ఆర్యవైశ్య నాయకులు డాక్టర్ బాదం బాలకృష్ణ,యంగ్మెన్స్ వైశ్య అసోసియేషన్ అధ్యక్షులు చెక్క ప్రకాష్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేయాలని సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేసేందుకు భూమిని కేటాయించడం జరిగిందని వారు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సిటీ ఎమ్మెల్యే కొండబాబుకు ఆర్యవైశ్య సంఘాల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్, యంగ్ మేన్స్ వైస్ అసోసియేషన్ కార్యదర్శి బచ్చు కామందు, ఆర్యవైశ్య నాయకులు గంగరాజు, నరేష్, పులవర్తి కుమార్, గ్రంధి నీల్, కాకినాడ రూరల్ మండలం ఆర్యవైశ్యనాయకులు గునుపూడిసతీష్,మాధవరావు,లక్షణామూర్తి పాల్గొన్నారు.

## ఎరువుల సరఫరా పంపిణీపై నిఘా విస్తృతం చెయ్యాలి

మొదటిపేజి తరువాయి

ఎన్నిబస్తాలు యూరియా అవసరమవుతుందో రైతులను వ్యక్తిగతంగా ప్రశ్నించిన కలెక్టర్, "సాధారణంగా 3-4 బస్తాలు అవసరమవుతాయి, అయితే 2-3 బస్తాలు సరిపోతాయి" అని వారు చెప్పినట్టు తెలిపారు.దీనికి అను గుణంగా అవసరానికిమించి ఎరువుల వినియోగం వ్యవసాయేతర అవసరాలకు జరుగుతున్నట్లుగా స్పష్టం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతి యూరియా బస్తాపై రూ.1542 సబ్సిడీ ఇస్తున్న నేపథ్యంలో,ఈఎరువులను దుర్వినియోగం చేయకుండా మండలస్థాయిలో రెవెన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్,సహకారశాఖల అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి, నిత్యం పంపిణీపై పర్యవేక్షణ చేయాలనిఆదేశించారు. ఇతర జిల్లాలకు ఎరువులు తరలించ కుండా, జిల్లాలో ఎరువుల వాస్తవఅవసరాల మేరకు సరఫరా నిర్ధారించాల్సిన అవసరం ఉందని తెలిపారు.కృత్రిమంగా ఎరువుల కొరత సృష్టించేదుష్ప్రయత్నాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ/మండల స్థాయిల్లో వినియోగంపై నమోదైన రికార్డులను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే నాట్లు వేసిన పంటలకు అవసరమైన ఎరువుల సరఫరా పూర్తిగా జరిగిందా అనేఅంశాన్ని కూడా సమీక్షించాలన్నారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి ఎం.వెంకటరమణ, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ డి.ప్రతాప్, రైతులు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

మొదటిపేజి తరువాయి

తద్వారా రీసైక్లింగ్కు అవకాశం ఉంటుందన్నారు.ప్లాస్టిక్ సంచులు,వస్తువులకు బదులు ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం ప్రధాన నగరాల్లో ప్లాస్టిక్ బాటిళ్ల స్థానంలో గాజు సీసాలు వినియోగిస్తున్నారని తెలిపారు. ఎవరికి వాళ్లు తమ తమ ఇళ్ళతో పాటు ప్రభుత్వం నిర్మించిన రోడ్లను, కాలువలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని కోరారు.మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోతే అనారోగ్యాల బారినపడతామని తెలిపారు. చెత్తా చెదారాలు ఎక్కడ పేరుకుపోయినా అంతిమంగా నష్టపోయేది మానవుడే అన్న విషయం ప్రతి ఒక్కరు గ్రహించాలని అందరికీ అర్థమయ్యేలా మంత్రి దుర్గేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో కానూరు సర్పంచ్ భావన మధు, డివిజనల్ పంచాయతీ అధికారి వై. అమ్మాజీ, ఎంపీడీవో కె.ఉమా రాజ్యలక్ష్మి పద్మజ, మండల తహసిల్దార్ కే నిరంజన్, సిడిపిఓ ఎం.ఆశారోహిణి, జనసేన మండల పార్టీ నాయకులు పిప్పర రవి, తెదేపా నాయకులు వాకలపూడి వీర్రాజు, కానూరు తెదేపా అధ్యక్షుడు ముల్లపూడి రాజేంద్రప్రసాద్,కానూరు జనసేన పార్టీ అధ్యక్షుడురంకిరెడ్డి ప్రసాద్, కోలా సీతయ్య,బూరుగుపల్లి రాజు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది ఆశవర్కర్లు అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## జనసంద్రంగా వాడపల్లి వెంకన్న క్షేత్రం

మొదటిపేజి తరువాయి

తాగునీటి సౌకర్యం, చిన్నపిల్లలకు పాలు,బిస్కెట్ ప్యాకెట్ల సరఫరా తదితర అంశాలను పరిశీలించి ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావును అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లలోని భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా మరిన్ని కూలర్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, మాడవీధుల బయట తాత్కాలిక క్యూలైన్లలో భక్తులకు ఎండ తగలకుండా మరిన్ని టెంట్లు ఏర్పాటు చేయాలని, భక్తులు వేచి ఉండే సమయంలో అనారోగ్య సమస్యలు ఏర్పడితే వారికి మెరుగైన వైద్యం అందించేలా ఆరోగ్య సిబ్బందిని మరింతమందిని పెంచాలని డిప్యూటీ కమిషనర్ని ఎమ్మెల్యే ఆదేశించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనంచేసుకునేలా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలనిఅధికారులను ఆదేశించారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.64 లక్షలు సమకూరింది.ఆయన వెంట కూటమి నాయకులు, కాబోయే చైర్మన్ ముదునూరి వెంకటరాజు, తాసిల్దార్ టి.రాజేశ్వరరావు,ఎంపీడీవో వెంకట్రామన్, సీఐ విద్యాసాగర్, ఎస్ఐ ఎస్.రాము తదితరులు ఉన్నారు.

## పాత్రికేయుల పిల్లల్లో విద్యా ప్రతిభకు... సహకారం అవసరం

మొదటిపేజి తరువాయి

ప్రతిభ చూపిస్తున్నారని, ఎందులోనూ వారు తీసిపోరని, అయితే ఆర్థికంగా వెనుకబడిన పాత్రికేయుడు వారి పిల్లల ప్రతిభకు తగ్గా ఉన్నత చదువులు అందించలేక మనోవేదన పడుతున్నారన్నారు. అటువంటి విద్య ప్రతిభ గల పాత్రికేయుల పిల్లలకు ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల సహకారం అవసరమని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రతినిధులు పెద్ద మనసుతో పాత్రికేయుల పిల్లలు విద్యలో నైపుణ్యవంతమైన ప్రతిభ ఉన్నవారికి, ఇతర ప్రాంతాల్లో ఉన్నత చదువుల్లో ఎదుగుదలకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్ సాక్షి టీవీ సీనియర్ కెమెరా జర్నలిస్ట్ రమణ కుమారుడు వినీల్ 2025 సంవత్సర పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం అనగా600మార్కులకు 501 మార్కుల సొంతం చేసుకుని..అంతటితో ఆగక ప్రతిష్టాత్మకమైన నూజివీడు ఐఐటీ సీటును సాధించుకొన్న వినిల్ మరింత ప్రతిభతో ముందుకు సాగాలని భవిష్యత్తులో రాష్ట్రంగర్వించదగ్గ గొప్పఉన్నతస్థానాన్ని అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈ ఉన్నత చదువుల్లో అతని కావలసిన సహకారం అందించడానికి జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఎప్పుడు ముందుంటుందని కొమ్మన సతీష్ తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి జె.ఎస్.ఎస్. కొన్ని ఏళ్ల నుంచి ఆర్థిక సహకారం, జర్నలిస్టుల తరఫున పోరాటం ఎప్పుడు చేస్తూనే ఉందని, ఇకపై కూడా అదే సహకారం అందిస్తూ ఉంటుందని జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఏపీ అధ్యక్షులు కొమ్మన సతీష్ స్పష్టం చేశారు.

నూజివీడు ఐఐటీలో సీటు సాధించి ఉన్నత చదువులు చదవడానికి నూజివీడు వెళుతున్న వినీల్కి అతని తండ్రి పడుతున్న కష్టం గురించి వివరించి గొప్ప చదువుతో రాష్ట్రానికి, అతని తండ్రికి గొప్ప పేరు ప్రఖ్యాతులు తెచ్చే విధంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. సరస్వతీ పుత్రుడు వినీల్ మాటలు, అతని ప్రతిభ అందరిని ఆకట్టుకుంటున్నాయి.

# ప్లాస్టిక్ కాలుష్యం నుండి సమాజాన్ని కాపాడే బాధ్యత అందరిదీ



## – జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ కాలుష్య ప్రమాదం నుంచి సమాజాన్ని తప్పించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలని కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్ పేర్కొన్నారు.

శనివారం కాకినాడ నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కాకినాడ ఆనంద భారతి గ్రౌండ్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ట్రైనీ కలెక్టర్ మానీషా తదితరులు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణ, ప్లాస్టిక్ పొల్యూషన్ కారణంగా జరిగే దుష్ప్రభావాలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను, పట్టణ మహిళలు వేసిన రంగోలిలను జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, ట్రైనీ కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభనుద్దేశించి జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు వినియోగించడం ద్వారా ఎదురయ్యే దుష్పరిణామాలపై అవగాహన పెంపొందించుకుని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత సమాజం తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రస్తుత రోజుల్లో ఈ సమాజానికి ప్లాస్టిక్ పొల్యూషన్‌తో పెద్ద ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నియంత్రించాలని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులు వాడకం అనేది ఒక రోజుతోనే సాధ్యం కాదని, మన అందరి దైనందిన జీవితంలో ఒక పద్ధతి ప్రకారం చిన్న చిన్న మార్పులతో ప్లాస్టిక్ వస్తువు వాడకాన్ని నియంత్రించవచ్చని ఆయన వివరించారు. దీని ద్వారా ఈ కాకినాడ పట్టణం, కాకినాడ జిల్లా ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందన్నారు. తమ వార్డు/గ్రామం, తమ ఇంటి పరిసరాల్లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించేలా ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ పొల్యూషన్ అంతం చేసేందుకే చేపట్టవలసిన చర్యలను ప్రజలకు అందరికీ అర్థమయ్యేలా స్టాల్స్ ఏర్పాటు చేశారని, రంగోలిలు వేశారని మెప్మా మహిళా సంఘాల సభ్యులను జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా అంతటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. గత జూన్ నెల యోగాంధ్ర కార్యక్రమం కారణంగా ఈ కార్యక్రమం నిర్వహించుకోలేదన్నారు. ఈ నెలలో నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్లాస్టిక్ పొల్యూషన్ కి అంతం అనే నినాదంతో నిర్వహించుకుంటున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ప్లాస్టిక్ వాడకం నిషేధం అనేది ఒక రోజులోనే సాధించలేమని.. నిత్య జీవితంలో మార్పులు చేసుకోవడం ద్వారా ప్లాస్టిక్ నిషేధం వాడకాన్ని సంపూర్తిగా సాధించవచ్చుని ఆయన తెలిపారు. జిల్లాలో ప్లాస్టిక్ వాడకం నిషేధం కాకినాడ కలెక్టరేట్ నుంచే ప్రారంభించడం జరిగింది జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రాముఖ్యంగా ఈ ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణంలో వస్తున్న మార్పులపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవడం ద్వారా ప్లాస్టిక్ కాలుష్యం భారీ నుంచి మన జిల్లాను, పరిసరాలను కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర సాధనకు ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలన్నారు. మంచి జీవన విధానాన్ని అలవర్చుకోవడం ద్వారానే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నియంత్రించవచ్చని ఆమె తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను అందరి చేత చేయించారు. ఈ సందర్భంగా కాకినాడ పట్టణంలోని పారిశుధ్య కార్మికులను సత్కరించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి, రంగోలిలో పాల్గొన్న మహిళలను, ఆల్ ఈజ్ వెల్ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఎమ్మెల్సీ పద్మశ్రీ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కేపీ. సుధాకర్, మెప్మా పీడీ బి.ప్రియంవద, డీఎం అండ హెచ్ఓ డా.జె.నరసింహ నాయక్, ఎంహెచ్ఓ డా.కె.పృధ్వీచరణ్, సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిది




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' లో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ఏపీవో జనరల్ డి.ఎన్.వి.రమణ అన్నారు. రంపచోడవరంలో ఐటీడీఏ ప్రాంగణం, ఎదురుగా ఉన్న మెయిన్ రోడ్ లో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకై వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులతో ఏపిఓ జనరల్ డిఎన్విరమణ, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఏపీఓ జనరల్ డి.ఎన్.వి.రమణ మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రతి పంచాయతీ పరిధిలోని గ్రామాలు, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, వివిధ శాఖల కార్యాలయాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ప్లాస్టిక్ నివారించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, అదేవిధంగా ప్లాస్టిక్ వాడకం నివారించాలన్నారు. ప్రతి పంచాయితీ గ్రామాలలో ఏర్పాటు చేసిన కుండీలలో చెత్త వెయ్యాలన్నారు. ప్రతి గ్రామంలో నీటి నిల్వలు లేకుండా దోమలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఏజెన్సీలో పర్యాటక ప్రాంతాలలో పర్యాటకులు ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా చెత్తకుండీలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ డెవలప్ మెంట్ అధికారి కె.కోటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఎంపీడీవో పి.జయంతి, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం సూపర్డెంట్ బి.కిషోర్, మెడికల్ అండ్ హెల్త్ అధికారిని బి.అన్నపూర్ణ, గిరిజన సంక్షేమ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చైతన్య, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజబాబు, ఐటీడీఏ మేనేజర్ బి.రాజు, పంచాయతీ కార్యదర్శి డి.కామరాజు, సీనియర్ అసిస్టెంట్లు పి.వెంకటేశ్వరరావు, చక్రధర్, శ్రీనివాసరావు, రాజన్, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## – సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కొండబాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పేదవారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి స్థానిక 36వ డివిజన్ నందు పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతి అమలు గూర్చి వివరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి పేద వారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో పని చేస్తుందని, ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాల వారు ఎంతో ఆనందంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, యువతకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతుండటంతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని కొండబాబు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నల్లూరి శ్రీనివాస్, ఆకెళ్ళ ప్రసాద్, నల్లూరి తులసి, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, చాట్ల వీరబాబు, చీకట్ల వాసు, సత్యంశెట్టి రాజేష్, ఉప్పులూరి వీరభద్రరావు, పొట్నూరి ధనలక్ష్మి, దారపు శ్రీను, పాపా రెడ్డి, పెమ్మాడి సాయి ప్రసన్న, అట్ల మధుశ్రీ, కర్రీ మహేష్, సరగడ గృహలక్ష్మి, లంక వరప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ చింతా పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో 'ప్రపంచ ఆర్థో రీటైనర్స్ దినోత్సవం'



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాలలో కాకినాడ ఐడిఎ సభ్యులచే ప్రపంచ రీటైనర్స్ దినోత్సవం సంధర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా. అద్దాల మాట్లాడుతూ అంతర్జాతీయ రిటైనర్ దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 19న జరుపుకుంటారని, ఆర్థోడాంటిక్ చికిత్స తర్వాత దంతాలను సరైన స్థానంలో ఉంచడానికి ఉపయోగించే రిటైనర్లను గుర్తుచేసే రోజు అని అన్నారు. ఒక క్రమపద్ధతిలో ఉన్న దంతాలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి మరియు వ్యక్తులు నవ్వుతూ సంతోషంగా ఉండటానికి సహాయపడతాయని అన్నారు. ఇప్పుడున్న అత్యుత్తమ వైద్య విధానంతో ఎత్తు మరియు వంకర పలువరుసతో ఇబ్బంది పడుతున్నవారికి ఎలైనర్స్ వైద్య విధానంతో అత్యంత సులువైన పద్ధతితో చక్కటి పలువరుసని సాధించగలుగుతున్నామని తెలిపారు.

ఆర్థోడాంటిస్ట్ డా. స్వరూప్ మాట్లాడుతూ ఆర్థోడాంటిక్స్‌లో, మేము మూడు ప్రాథమిక రకాల ఆర్థోడాంటిక్ రిటైనర్‌లను అందిస్తున్నామని, అవి శాశ్వత రిటైనర్‌లు, స్పష్టమైన క్లియర్ రిటైనర్‌లు మరియు హాలీ రిటైనర్‌లు అని అన్నారు. దుర్వాసన, నోటి ఇన్ఫెక్షన్లు మరియు దంతాలకు హాని కలిగించే హానికరమైన బ్యాక్టీరియా పేరుకుపోకుండా నిరోధించడానికి రిటైనర్‌లను సరిగ్గా శుభ్రం చేయడం చాలా ముఖ్యమని, నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ రిటైనర్‌లను శుభ్రం చేయడానికి రిటైనర్ క్లీనర్ మరియు మృదువైన బ్రష్‌లను ఉపయోగించడం మంచిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేటకాల్వపై కంపు కొడుతున్న పెంటకుప్పలు



- దంపింగ్ యార్డ్‌గా మార్చేస్తున్న వైనం...
- చోద్యం చూస్తున్న కాకినాడ మున్సిపాలిటీ..
- పట్టించుకోని రమణయ్యపేట పంచాయతీ...
- భయం గుప్పిట్లో తిమ్మాపురం అవంతి నగర్, మారుతీ నగర్ ముంపు కాలనీవాసులు..
- పేటకాల్వను పరిశీలించిన తిమ్మాపురం సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ...

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్** : కాకినాడ నగరంలో వచ్చే మురుగునంతా తీసుకెళ్లే ప్రధానమైన పేట కాల్వ ఏదైతే వుందో దానిని డంపింగ్ యార్డ్‌గా మార్చేయడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. కాకినాడ సర్పవరం ఊరిలోని శుభానికేతన్ స్కూల్ వద్ద ఉన్న పేటకాల్వ డంపింగ్ యార్డుగా మారిపోయింది. నగరంలో చెత్తనంతా తీసుకొచ్చి ఇక్కడ వేసేది, మరి కాకినాడ మున్సిపాలిటీనా? లేక రమణయ్యపేట పంచాయతీ వాళ్లా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా వుంది, గుమ్మడికాయ దొంగంటే భుజాలు తడుముకున్నట్టు మేం కాదంటే మేం కాదని వాళ్లు తప్పించుకు తిరగడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ జిల్లా కలెక్టరు వెంటనే స్పందించి ఇక్కడ చెత్త వేసే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సర్పవరం, శుభానికేతన్ దగ్గర ఉన్న పేట కాల్వ నగరానికి నడిబొడ్డున ఉంది. అందువల్ల ఇక్కడ నుంచి మురుగునీటి ప్రవాహం కరెక్టుగా వెళితేనే, లోతట్టు ప్రాంతాలకు ముంపు భయాలు ఉండవు. ఇలాంటి ప్రధాన మురుగు కాల్వపై ఇష్టం వచ్చిన రీతిలో డంపింగ్ వేయడం దుర్మార్గమని అంటున్నారు. మున్సిపల్ అధికారులు, రమణయ్యపేట పంచాయతీ అధికారులు చూసి చూడనట్లు ఉన్నారా? అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కాల్వ దాదాపు మూసుకుపోయింది. దీనికెవరు సమాధానం చెబుతారని అంటున్నారు. రేపు కాలనీల్లోకి నీళ్లు వచ్చాక అధికారులు ప్రజాప్రతినిధులు పడవల మీదవచ్చి బియ్యం సంచులు, వాటర్ బాటిల్ వచ్చి ఇవ్వడం కాదు ముందుపరిశీలించి, ఆ డంపింగ్ వచ్చే వర్షాకాలం నాటికి, దీనిని తొలగించకపోతే, కాల్వ పొంగితే మాత్రం, ఆ నీరు ఎగదన్ని తిమ్మాపురం, అవంతీనగర్, మారుతీనగర్ ఇంకా పైనున్న ప్రాంతాలన్నీ మునిగిపోతాయని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయితీలు అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలు అమలులో ముందు ఉంటే ఇక్కడ చూస్తే కంపు కొడుతోంది అని కాలనీవాసులు గండి శ్రీను (మంజేరి శ్రీను) మీడియా ముందు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రముఖ ప్రవచకులు చాగంటి కోటేశ్వరరావు ఇల్లు, గోశాల కూడా ఇక్కడే ఉంది. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా ఉన్నారు. యువతను సన్మార్గంలో నడిచేలా ప్రవచనాలు చెప్పమని ఆయనకు బాధ్యతలు అప్పగించారు. ఇంకా ఎంతోమంది ప్రముఖులు ఈ ప్రాంతాల్లో నివాసాలు ఉంటున్నారని చెబుతున్నారు. అయితే వర్షం నీరు వస్తే పర్వాలేదు. కానీ ఏడాదిపొడవున కాల్వలో నిండిన మురుగునీరంతా ఒకేసారి కాలనీలపై పడటంతో లోతట్టు ప్రాంత వాసుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో డంపింగ్ యార్డుగా మారిపోతున్న పేట కాల్వను శనివారంనాడు తిమ్మాపురం ప్రెసిడెంట్ బెజవాడ సత్యనారాయణ తో అవంతి నగర్ వాసులు అయన వెంట వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ మాట్లాడుతూఎమ్మెల్యే నానాజీ ఇటీవల ఎక్కడికక్కడ కాల్వల్లో పూడికను తొలగిస్తున్నారు. ఆయన తక్షణం స్పందించి శుభానికేతన్ స్కూల్ దగ్గరున్న పేట కాల్వపై చెత్త వేయడాన్ని ఆపించాలని, అలాగే ఇంతవరకు వేసిన చెత్తను తొలగించాలని కోరారు. ఇంత దారుణంగా చెత్తను వేస్తున్నవారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఇలా తీయకపోతే రాబోయే వర్షాకాలంలో ముంపు కాలనీలకు తీవ్ర ఇబ్బందులు తప్పవని తెలిపారు. ఇక్కడ రోడ్లపైనే నీళ్లు ప్రవహిస్తాయని, మహిళలు, స్కూలు పిల్లలు ఎన్నో ఇబ్బందులు పడతారని తెలిపారు. తక్షణం ఎమ్మెల్యే స్పందించి చర్యలుత తీసుకోవాలనికాలనీ వాసులు అబ్బులు, మిర్తిపాటి శ్రీనివాస్, వెలుగుబంట్ల విజయ్ కుమార్, పాలపర్తి రాజు, బిందాన సురేష్, రాంబాబు, డి.ఎస్.ఎన్. రాజు కోరారు.

# శ్రీ సత్యదేవుని కుటుంబ సమేతంగా దర్శించుకున్న డాక్టర్ సరితారెడ్డి



**అన్నవరం, మేజర్ న్యూస్** : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శనార్థం హైదరాబాద్ వాస్తవ్యులు ప్రముఖ కంటి వైద్య నిపుణులు ఎరిమిని సరితా రెడ్డి, వారి కుటుంబ సభ్యులు శ్రీ స్వామివారి సన్నిధికి విచ్చేశారు.

శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి శ్రీ స్వామివారి చిత్రపటం అందజేశారు.

# జెఎన్టీయుకెలో ప్లాస్టిక్ కాలుష్య నివారణకై ర్యాలీ




**కాకినాడ, మేజర్ న్యూస్** : స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జేఎన్‌టీయూకే యూసీఈకేలో 2025 జూలై 19న ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) యూనిట్‌ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సేకరణ చేసి, స్వచ్ఛత ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఏ.కృష్ణ మోహన్, విద్యార్థి వ్యవహారాల డైరెక్టర్ హాజరయ్యారు.డాక్టర్ జీ.వి.ఎస్.ఆర్.దీక్షితులు, యూసీఈకే ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్, డాక్టర్ జి.శ్యామ్ కుమార్, జేఎన్‌టీయూకే ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్, ఎన్.రమణాజి, ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎమ్.వి.ఎస్.వి.కిరణ్మయి, ఎన్ఎస్ఎస్ యూనిట్–2 ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ పి.వీరలక్ష్మి, ఎన్ఎస్ఎస్ యూనిట్–3 ప్రోగ్రామ్ ఆఫీసర్, సిబ్బంది మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డాక్టర్ ఏ.కృష్ణమోహన్ తన ప్రసంగంలో పునర్వినియోగ బ్యాగులను ఉపయోగించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నివారించడం ద్వారా శుభ్రమైన మరియు ఆరోగ్యక రమైన ప్రపంచాన్ని సృష్టించవచ్చని తెలిపారు. డాక్టర్ జి.శ్యామ్ కుమార్ విద్యార్థులకు మైక్రో ప్లాస్టిక్స్ మన శరీర భాగాలపై మరియు జీవుల ఆరోగ్యంపై పడే ప్రభావాలను వివరించారు మరియు స్వచ్ఛత ప్రతిజ్ఞను నిర్వహించారు. డాక్టర్ జి.వి.ఎస్.ఆర్.దీక్షితులు ప్లాస్టిక్ రహిత పర్యావరణం కోసం ఇతరులను విద్యావంతులు చేయడం మరియు ప్రేరేపించడం, శుభ్రత కార్యక్రమాలలో పాల్గొనడం, స్థానిక వ్యాపారులు మరియు ప్రభుత్వాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను నిషేధించడం లేదా రీసైక్లింగ్ కార్యక్రమాలను ప్రోత్సహించడం వంటి విధానాల ప్రాముఖ్యతను వివరించారు.

## జిల్లా కలెక్టరేట్‌లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్** : ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు.. కలెక్టరేట్ ఆవరణలో ఉన్న వికాస, పౌరసరఫరాలు, డ్వామా ప్రణాళిక శాఖల అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, సిబ్బందితో కలిసి కలెక్టరేట్ ఆవరణంలోని పరిసరాలను శుభ్రం చేసి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామంటూ మానవహారం నిర్వహించారు. అనంతరం డీఆర్వో వెంకటరావు అందరి చేత స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, సీపీవో పీ.త్రినాథ్, వికాస పీడీ కె.లచ్చారావు, కలెక్టరేట్ ఏవో ఎస్. రామ్మోహన్ వివిధ విభాగాల అధిపతులు, పౌరసరఫరాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి గోదావరిలో స్నానం చేస్తూ యువకుడు గల్లంతు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి దర్శనార్థం వచ్చిన ఒక యువకుడు గోదావరిలో స్నానం చేస్తూ గల్లంతయ్యాడు. వివరాలు ప్రకారం ఖమ్మం జిల్లా వెన్సూరు మండలం లచ్చన్నగూడెంకు చెందిన పామర్తి దినేష్ అనే యువకుడు తోటి స్నేహితులతో కలిసి వచ్చి కేశఖండనశాల ఎదురుగా ఉన్న గౌతమీ గోదావరిలో స్నానం చేస్తున్నాడు. ఇంతలో కాలుజారి గల్లంతయ్యాడు. విషయం తెలిసిన వెంటనే ఆర్టిఎఫ్ బృందం గాలింపు చర్యలు చేపట్టింది. సాయంత్రం వరకు ఎటువంటి ఆచూకీ లభ్యం కాలేదు. సంఘటన ప్రాంతాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, తాసిల్దార్ టి.రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకట్ రామన్, ఈవో నల్లం సూర్య చక్రధర్ రావు, సీఐ విద్యాసాగర్, ఎస్ఐ ఎస్.రాము పరిశీలించారు. దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి స్వామి దర్శనానికి వచ్చి తెల్లవారుజామున మొక్కు చెల్లించేందుకు గోదావరిలో స్నానం చేస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



**అన్నవరం,మేజర్‌న్యూస్** : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం కావడంతోఘనంగా ప్రాకార సేవ నిర్వహించారు. ముందుగా అర్చకులు శ్రీ సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేద పండితుల మంత్రోచ్ఛరణ, భక్తుల నామస్మరణతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ ప్రాకార సేవా కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అర్చకులు, దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు, ఆలయ సూపరిండెంట్‌లు మరియు దేవస్థానం సిబ్బంది, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆహారనియమాలు పాటిస్తే ఆరోగ్యకరమైన జీవితం





– డాక్టర్ దుర్గాప్రసాద్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఆహార నియమాలు పాటిస్తే ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందని డైట్ హాస్పిటల్ అధినేత డాక్టర్ బి దుర్గాప్రసాద్ అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షత వహించారు. ఈ చక్కెర వ్యాధి వయసుతో నిమిత్తం లేకుండా చిన్నతనం నుండే వస్తోందని వాటిపట్ల పేరెంట్స్ శ్రద్ధ కనబరచన యెడల భవిష్యత్తులో అనేక సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. నియంత ఆహారం తో పాటు సమయపాలన మరియు వ్యాయామం వంటి అంశాలను పాటించినవారికి డయాబెటిస్ వ్యాధి నియంత్రణలో ఉండడమే కాక ఆరోగ్యంగా కూడా ఉంటారని డాక్టర్ దుర్గాప్రసాద్ అన్నారు .జంక్ ఫుడ్ మరియు ఫాస్ట్ ఫుడ్ వంటి పదార్థాలను స్వీకరించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయి పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. వేయించిన ఆహారాలు ,కొవ్వు, మాంసం వంటి వాటిని ద్వారా రక్తములో చక్రవ్యాధి అనుకున్న స్థాయి కన్నా ఎక్కువగా వస్తుంది అన్నారు. వైద్యులు సూచించే సలహాలను పాటించడం ద్వారా ప్రాథమిక దశలోనే ఈ ప్రమాదాన్ని గుర్తించి నివారించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందని సూచించారు. మీట్స్, పప్పు, ధాన్యాలు, గుడ్లు, చేపలు మరియు కాయ ధాన్యాలు వంటి వాటిని స్వీకరించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఎంతో సహాయపడుతుందన్నారు. చక్కెర పానీయాలకు బదులుగా నీరు త్రాగడం వల్ల ఈ వ్యాధి పెరగకుండా చూసుకోవచ్చని చెప్పారు. తక్కువగా కొవ్వు ఉన్న ఆహారాలు ఆరోగ్యకరమైన నూనెలను తీసుకోవడం మంచిదని ఆయన సూచించారు. తెల్లని బియ్యం, మైదా వంటి పదార్థాలను భుజించడం ద్వారా రక్తంలో చక్కర స్థాయిని వేగంగా పెంచే ప్రమాదం ఉందన్నారు. వైద్యుల సహాయంతో పాటు నేడు వస్తున్న ఆధునిక వైద్య విజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటే వ్యాధి ఉన్నవారు ఏ విధమైన భయానికి లోను కాకుండా జీవితం సాఫీగా కొనసాగించడానికి అవకాశం ఉందని చెప్పారు. బ్రౌన్ రైస్, తృణధాన్యాలు, బీన్స్, పండ్లు కూరగాయలు మరియు ఆకుకూరలు వంటివి భుజించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని డాక్టర్ దుర్గాప్రసాద్ అన్నారు.వైద్యుల సలహా లేకుండా సొంత వైద్యం చేసుకుంటే అటువంటి వారికి భవిష్యత్తులో అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. బయట పదార్థాలు స్వీకరించడం వల్ల లివరు, కిడ్నీ, హార్ట్‌కు సంబంధించిన వ్యాధులు వస్తాయని ఆయన అన్నారు. 20 రకాల డయాబెటిస్ ఉన్నాయని కనీసం ఆరు రకాల చక్కర వ్యాధులను ప్రతి ఒక్కరు శరీరంలో ఉంటుందని డా.దుర్గాప్రసాద్ వివరిస్తూ ఈ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించకపోతే జీవిత కాలంలో పక్షవాతంతో పాటు కిడ్నీ కూడా వ్యాధి కి గురయ్యే ప్రమాదం ఉందన్నారు .ఆపిల్ ,బొప్పాయి, జామకాయ ,డ్రాగన్ ఫ్రూట్స్ ,కివి పళ్ళను స్వీకరించడం ద్వారా వ్యాధిని అదుపులో ఉంచవచ్చని ఆయన చెబుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని దాని ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. ఇటీవల కాలంలో పురుష మరియు స్త్రీలలో అనేక సమస్యలను గుర్తించామని వారి వైవాహిక జీవితం కూడా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని దుర్గాప్రసాద్ చెప్పారు. కొత్త మందుల వాడకం ద్వారా లివరుపై ప్రభావం చూపిస్తుందని శాస్త్రీయ పద్ధతిలో వైద్యుల సూచనతో మాత్రమే మందులను స్వీకరించాల్సిందిగా ఆయన సూచించారు. కలర్స్ వేసే పదార్థాలను సాధ్యమైనంత వరకు స్వీకరించకుండా ఉండడమే మంచిది అని చెప్పారు. రిచ్ పర్సన్ అంటే కొత్త భాష్యం చెబుతూ సొంత ఇల్లు ఉండి ఇంటి వెనకాల స్థలములో సొంతంగా ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసుకుంటూ వాటిని స్వీకరించే వ్యక్తులే అని చెప్పడం సభకుల్లో కొత్త ఆలోచన కలిగించింది. ఎరువులు పురుగుమందులు వాడిన వ్యవసాయ ఉత్పత్తులను సాధ్యమైనంతవరకు స్వీకరించడం తగ్గించుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు అని ఆయన అన్నారు. కోవిడ్ తర్వాత ఆరోగ్యం పట్ల అందరికీ ప్రత్యేక శ్రద్ధ పెరిగిందని అయితే డయాబెటిక్ ఉన్నవారు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.సమావేశానికి క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షత వహించగా కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్ వందన సమర్పణ చేశారు. క్రెడయ్ కాకినాడ చాప్టర్ అధ్యక్షులు విజయ్ కుమార్ మరియు ఉమామహేశ్వరరావులు నూతన సభ్యులుగా క్లబ్బు లో జాయిన్ అయ్యారు. కార్యక్రమంలో చెలికాని సూర్యారావు, జీకే శ్రీనివాస్, కోశాధికారి ఉదయ్ చక్రవర్తి, మాచారెడ్డి, బదిరెడ్డి వెంకన్న, చోడిశెట్టి పద్ధ రాజు, చార్టెడ్ అకౌంటెంట్ అసోసియేషన్ కాకినాడ చాప్టర్ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాసరాజు, అజయ్ రెడ్డి, లంక సాయిబాబు, సోనీ బుజ్జి, ఆనంద, డాక్టర్ ఎం.రవికుమార్, టెకిమూడి సూర్యనారాయణ తోపాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు. ప్రతి సమావేశానికి పాల్గొనే సభ్యులకు ప్రత్యేక కానుకలను ముఖ్య అతిథి చేతులు మీదుగా డాక్టర్ గోపీనాథ్ అందజేసిన సాంప్రదాయం శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ విధానం సమావేశానికి హాజరయ్యే సభ్యుల సంఖ్య పెంచేందుకు ప్రోత్సాహంగా ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఆసుపత్రిలో పరిశుభ్రత కచ్చితంగా పాటించాలి

– ఐటీడీఏ పివో కట్టా సింహాచలం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలు కచ్చితంగా నిర్వహించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్థానిక ఏరియా ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి పంచాయతీ పరిధిలో గ్రామాలు, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ నివారించి, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, అదేవిధంగా ప్లాస్టిక్ వాడకం నివారించాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో పంచాయితీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలలో చెత్త వెయ్యాలని ఆయన అన్నారు. గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా దోమలు ప్రబలకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పర్యాటక ప్రాంతాలలో పర్యాటకులు ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఎక్కడికక్కడ చెత్తకుండీలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే విధంగా మనందరం కృషి చేయాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో మురుగునీటి కుంటలు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి దోమలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిటెంట్ శేషారెడ్డి, వైద్యాధికారులు, ఏరియా ఆసుపత్రి వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

– కాలుష్య నివారణపై అవగాహన కార్యక్రమం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలంటే మండలంలోని గ్రామాల్లో ప్లాస్టిక్, పాలిథీన్ వాడకాన్ని తగ్గించడం ఎంతైనా అవసరమని, ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణే పల్లెల్లో స్వచ్ఛత సాధనకు మార్గమని ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్.వెంకట్ రామన్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్లాస్టిక్ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని, సమాజంలోని ప్రతి వ్యక్తిలోనూ ఈ విషయమై చైతన్యం పెరగాలని సూచించారు పాఠశాల విద్యార్థులు, ప్రజలతో కలిసి ప్లాస్టిక్ ముక్త సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం “ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం” నినాదంతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో కలిసి మానవహారం ఏర్పాటు చేసి ప్రజల్లో జాగృతి కలిగించారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా, ఆత్రేయపురం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ ప్రజలు, దుకాణదారులు మరియు ఇతర చిన్న స్థాయి వ్యాపారస్తులందరికీ గ్రామ పంచాయతీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం విధించబడినది అని, ఈ నిషేధం ప్రకారం, గ్రామములలో కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు మొదలైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం, అమ్మకం మరియు కొనుగోలు పూర్తిగా నిషేధిం చబడినవి అని నోటీసు జారీ చేసారు. ఎవరైనా ఈ నిబంధనలను అతిక్రమించిన పక్షంలో వారికి జరిమానా విధించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ డి.చిన్న అబ్బులు కార్యదర్శి, లు ఆర్.ఎస్.ఎస్.వి.ప్రసాద్, షేక్ షమీర్ వల్లీ, ఎపిఒ, సి.హెచ్.విజయ రెడ్డి, సచివాలయ సిబ్బంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకన్న సన్నిధిలో శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ప్రసిద్ధపుణ్యక్షేత్రంవాడపల్లి వెంకటేశ్వరస్వామివారిని శనివారం బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు దంపతులు, మాజీ జాతీయ బీసీకమిషన్ సభ్యులు ఆచారి దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వాగతం పలికారు.ఆలయమర్యాదలతో స్వామివారి దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించి స్వామి వారి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కోనసీమ తిరుమల, ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తెలుగు ప్రజలంతా ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అంటూ సుమారు లక్ష మంది భక్తులు బారులు తీరి స్వామివారి దర్శనం చేసుకోవడం చాలా అద్భుతమని, కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారు ప్రసిద్ధిగాంచారని ఈరోజు స్వామివారిని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నారని తెలిపారు. ఆయన వెంట బిజెపి నాయకులు పాలూరి సత్యనందం, తమలంపూడి రామకృష్ణ రెడ్డి, యు.వెంకటేశ్వరరావు, కాలాబత్తుల చిన్నారి, పాలూరి జయప్రకాశ్ నారాయణ, అయనవిల్లి సత్తిబాబు, శిష్ట కుటుంబరావు, నడింపల్లి సుబ్బరాజు, సంపతీ కనకేశ్వరరావు, మద్దంశెట్టి శ్రీనివాస్, పెన్నాడా చిన్నా, బొర్రా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి కాలుష్య నియంత్రణ చర్యలను చేపట్టాలి

**- రెవిన్యూ డివిజనల్ అధికారి మాధవి**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ దార్శనికత చొరవకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిరోధిస్తూ ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ చర్యలను బలోపేతం చేయాలని స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారి కె.మాధవి అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ చర్యలలో ఆమె పాల్గొని ప్లాస్టిక్ చెత్త సేకరణ ప్రక్రియను సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ్ ఆంధ్ర-2047 నాటికి రాష్ట్రాన్ని మార్చాలని పవిత్ర ఆశయంతో ప్రతి నెల ఒక ఇతివృత్తంతో పరిశుభ్రత కార్యక్రమాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతను వహిస్తోందన్నారు. ప్రతిష్టాత్మక స్వర్ణాంధ్ర సాధన కొరకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు, సమ్మిళిత అభివృద్ధి, పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత వివిధ రంగాలలో సాంకేతిక పురోగతి వైపు ముందడుగు వేసిందన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ద్వారా పరిశుభ్రత, స్థిరమైన వ్యర్థాల నిర్వహణను ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్న తీసుకున్న చొరవకు అనుగుణంగా పరిశుభ్రత డ్రైవ్‌లు, పారిశుధ్యంపై అవగాహన ప్రచారాలకు తోపాటుగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే ప్రయత్నాలు విరివిగా చేపట్టాలన్నారు. ఈ యొక్క పవిత్ర లక్ష్యాలను నొక్కి చెప్పడానికి ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పాటిస్తుందన్నారు. పరిశుభ్రమైన వాతావరణాన్ని సాధించడానికి ఈ యొక్క సమగ్ర విధానాన్ని ఈ కార్యక్రమం హైలైట్ చేస్తుందన్నారు. ఈ ప్రక్రియలో, పౌరుల భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు.'నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్రత ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈరోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ, ఈరోజు నుండి నా తోటివారికి కూడ స్వచ్ఛత కొరకు తడి, చెత్త, పొడి చెత్త వేరు చెయ్యటంపై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నా'నని సిబ్బంది చేత ఆర్డీవో మాధవి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏవో భాస్కరరావు, వివిధ విభాగాల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి







**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** పర్యావరణానికి పెనుముప్పు తెచ్చే ప్లాస్టిక్ వస్తువుల (ఒక్కసారి వాడి పాడేసే) నిషేధానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పలువురు పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడో శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే.అందులో భాగంగా శనివారం మండల కేంద్రమైన రావులపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తాడేపల్లి నాగమణి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.

ఈ గ్రామసభలో ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్ తదితరులు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధంపై ప్రభుత్వం కార్యచరణ రూపొందించిందన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్లాస్టిక్ కవర్లు వంటివి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. అందుకు సంబంధించి విధించే జరిమానాలు అధికంగా ఉన్నాయని, రావులపాలెం పంచాయతీ పరిధిలో ఎవరూ వాటిని విక్రయించకూడదన్నారు.

వ్యాపారులకు తొలుత నోటీసులు కూడా జారీ చేస్తామని, అయినప్పటికీ విక్రయిస్తే జరిమానా విధిస్తారని వివరించారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధంకు సంబంధించిన ప్రతిజ్ఞ చేసి గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సఖినేటి వాకులరాజు, వెలగల సత్యనారాయణ రెడ్డి, గ్రామ పెద్దలు పడాల కొండారెడ్డి, అచ్చిరెడ్డి కోట రమణీ దుర్గ, ద్వారంపూడి మోహన్ రెడ్డి, అంగనవాడీ సూపర్వైజర్ వై.హిమశ్రీ, పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఆశలకు అనుగుణంగా కూటమి పాలన

**- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా కూటమి పాలన సాగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శనివారం రావులపాలెం మండలం కేతరాజుపల్లిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని స్కూలు పిల్లలతో ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ విధ్వంసం, అరాచక పాలన వల్ల అధోగతి పాలైన రాష్ట్రాన్ని కూటమి పాలన చక్కదిద్ది, ఏడాదిలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. తల్లికి వందనం, దీపం, మెగా డీఎస్సీ వంటి హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేశామన్నారు. 'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు కసరత్తు పూర్తయిందని, పీఎం కిసాన్ పథకం తో పాటు నగదు జమవుతుందని తెలిపారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు జరుగుతుందన్నారు. ఈ విధంగా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం శతధా కృషి చేస్తుందన్నారు. పల్లెల్లో ఐదేళ్ల పాలనలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజలతో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతున్న సందర్భంలో నంబుల సత్యదుర్గాలక్ష్మి అనే గృహిణి తనకు నలుగురు పిల్లలు ఉన్నారని వారందరికీ తల్లికి వందనం నగదు జమైందని తెలుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు కృతజ్ఞతలు తెలియజేయడం విశేషం. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు అనడానికి ఇదే నిదర్శనమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు వ్యాఖ్యానించారు.

# జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో కాకినాడ బీచ్ పరిశుభ్రత కార్యక్రమం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :**స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆధ్వర్యంలో కాకినాడ బీచ్ తీరంను పరిశుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, జిల్లా పోలీస్ ఉన్నత అధికారులు మరియు సిబ్బంది పాల్గొని కాకినాడ బీచ్ తీరాన ఉన్న ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను ఏరివేయడం జరిగింది. పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్లాస్టిక్ వినియోగం నిషేధించడంపై కాకినాడ జిల్లా ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, వాటికీ బదులుగా లోహపు, గాజు బాటిల్స్, కాగితపు ప్యాకింగ్, గుడ్డ సంచులు వంటి పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను వినియోగించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ల పరిధిలోని అన్ని సర్కిళ్లు, పోలీస్ స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది తమ కార్యాలయ పరిసరాలలో ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని సృష్టించే పనిలో నిమగ్నమయ్యారు. కార్యాలయాల్లో ప్లాస్టిక్ ఉత్పత్తుల ఉపయోగాన్ని తగ్గిస్తూ, పర్యావరణాన్ని రక్షించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన ఎం.జె.వి.భాస్కరరావు, అదనపు ఎస్పీ ఎఆర్ శ్రీనివాస రావు, ఎస్‌డిపివో కాకినాడ పాటిల్ దేవరాజ్ మనీష్, డిఎస్పీ ఎఆర్ శ్రీహరిబాబు,కాకినాడ రూరల్‌ఇన్‌స్పెక్టర్ డి.ఎస్ .చైతన్య కృష్ణ,రిజర్వుఇన్స్పెక్టర్‌నరసింహమూర్తి, తిమ్మాపురం ఎస్సై గణేష్ మరియు క్యూఆర్‌టి,ఎస్‌పిఎఫ్‌టీమ్స్,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు

**- ప్లాస్టిక్ నిర్మూలన అందరి బాధ్యత**
**- తోటపల్లి తపాల శాఖ ఎస్పీఎం ప్రశాంత్, తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్లాస్టిక్ వినియోగంతో సమస్త జీవకోటికి తీరని నష్టం వాటిల్లుతుందని తోటపల్లి తపాల శాఖ ఎస్పీఎం ప్రశాంత్, తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలంలోని తోటపల్లి శ్రీ ఆదిత్య పాఠశాల ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా ఎస్పీఎం ప్రశాంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్లకార్డులతో ఎస్బిఐ, పోస్టు ఆఫీసు మీదుగా ప్రధాన రహదారిపై ర్యాలీ చేపట్టారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాలని స్లోగన్ ఇస్తూ అవగాహన కల్పించారు. తపాల శాఖ వద్ద మానవ హారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రశాంత్, వెంకట్ లు మాట్లాడుతూ ప్రకృతి లోని అన్నీ జీవులకు ప్లాస్టిక్ తో నష్టం వాటిల్లుతుందన్నారు.మనం స్వప్రయోజనం కోసం ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులు మనతో పాటు ఇతర జీవాలకు హాని కలిగిస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వస్తువులకు బదులు వేరే వాటిని ఉపయోగించలన్నారు.గృహ అవసరాలకు నిత్యం ప్లాస్టిక్ వస్తువులను తీసుకు రావడం పరిపాటిగా మారిందన్నారు. బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్లాస్టిక్ మహమ్మారి అంతం అవుతుందన్నారు. ఇందులో విద్యార్థులు తయారు చేసిన చార్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ర్యాలీ ఆద్యంతం ఆకర్షణీయంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సత్య మల్లికా, ఖాసీం, శ్రీనివాసరావు, జ్యోత్స్న, సంధ్య, ప్రసన్న, అప్పాజీ, నాగేంద్రమ్మ, నమ్రత, కృపా, ఇమాన్సి, శివాని, వాసవి, దివ్య, వెంకటలక్ష్మి, శ్రీను, శివ దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీపీఎస్సీ ద్వారా జూలై 20 తేదీన లెక్చరర్ పోస్టుల రాత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**– అభ్యర్థులను 45 నిమిషాల ముందుగానే అనుమతించడం జరుగుతుంది**
**–జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలో జూలై 20వ తేదీన నిర్వహించనున్న లెక్చరర్ పోస్టుల రాత పరీక్ష కోసం అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు తెలిపారు.
శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, ఏపీపీ ఎస్సీ ద్వారా భర్తీ చేయనున్న లెక్చరర్ పోస్టుల రాత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షను రెండు షిఫ్టుల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం షిఫ్ట్ (9–12) – 519 మంది అభ్యర్థులు , మధ్యాహ్నం షిఫ్ట్ (మ.2–5) – 240 మంది అభ్యర్థులు, మొత్తం 759 అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. లూథర్ గిరి, రాజమహేంద్రవరం పరీక్షా కేంద్రంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ మరియు తగిన గుర్తింపు పత్రంతో పరీక్షకు కనీసం 45 నిమిషాల ముందే హాజరుకావాలని సూచించారు. పరీక్షల పర్యవేక్షణ, శాంతిభద్రతల నిర్వహణ కోసం అధికారుల బాధ్యతలపై సూచనలు చెయ్యడం జరిగింది. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫ్రిస్కింగ్, ఇతర భద్రతా ఏర్పాట్లు చెయ్యాల్సి, ఎట్టి పరిస్థితుల్లో ఎలెక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతించరాదని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ లు కలెక్షన్ కోసం కాలేజీ యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఏపీ ఈపిడిసిఎల్ నిరంతర విద్యుత్ సరఫరా కోసం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య ఆరోగ్య సదుపాయాల అందుబాటులో ఉండేలా మెడికల్ క్యాంపు ఏర్పాటు చెయ్యాలని, తగిన సిబ్బంది, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అర్బన్ తహసిల్దార్, రవాణా శాఖలు: లాజిస్టిక్, రవాణా ఏర్పాట్లు చెయ్యాల్సి ఉందన్నారు. పరీక్షా కేంద్ర సూపరింటెండెంట్ & సహాయక చీఫ్ సూపర్వైజర్లు పరీక్ష నిర్వహణ పర్యవేక్షణ, అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వెళ్లడానికి ఆయా రూట్ లలో బస్సులు ఏర్పాటు చేసి, పరీక్షా కేంద్రం వద్ద ఆర్టీసీ అధికారులు రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చెయ్యాలన్నారు.
ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, ఏపీపీఎస్సీ అధికారి ఎం. జగదీష్, మెడికల్ అధికారి టి. శ్రీనివాస్, అర్బన్ తహసిల్దార్ పి హెచ్ జీ ఆర్. పాపారావు, స్టేషన్ ఇన్స్పెక్టర్ పీవీఎస్ స్వామి, సహాయ చీఫ్ సూపర్వైజర్ ఎస్.వి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.తుమ్మలపల్లి రమేష్ జన్మదిన పురస్కరించుకుని శనివారం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలోని రమేష్ స్వగృహం నందు ఈ జనసేన పార్టీ అభిమానులు కార్యకర్తల మధ్య భారీ కేకులను కట్ చేసి జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి జనసేన పార్టీ, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తుమ్మలపల్లి శేఖర్, రమేష్, చందు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై తుమ్మలపల్లి రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అభిమానులు పుస్తకాలు పెన్నులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మరి కొంతమంది పూల బొకేలు గజమాలు, శాలువాలతో సత్కరించి, వారి వెంట తీసుకువచ్చిన కేకులను కట్ చేసి రమేష్ జన్మదిన వేడుకల్లో పాలుపంచుకున్నారు. వారి జన్మదినం సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ రామచంద్రపురం గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరు పుట్టినరోజులకు శుభకార్యాలకు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. వచ్చిన ప్రతి ఒక్కరికి రమేష్ స్వగృహం నందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సాపురం మెటల్ క్వారీపై చర్యలు ఎక్కడ?

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం మండలం నరసాపురం గ్రామంలో అక్రమ మెటల్ క్వారీపై చర్యలు తీసుకోవాలని నరసాపురం గ్రామస్తులు ఐటిడిఏ పిఓకు ఫిర్యాదు చేసి రెండు నెలలు గడుస్తుందని, అలాగే ఆదివాసి సంక్షేమ పరిషత్ ఫిర్యాదు చేసి నెల కావస్తున్నా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను రంపచోడవరం ఐటీడీఏ అధికారులు తీరుపై మండిపడ్డారు. ఫిర్యాదు చేసిన తర్వాత పిఓ స్వయంగా అన్ని పత్రికలకు నరసాపురం మెటల్ క్వారీపై విచారణకు ఆదేశించారని, కానీ అధికారులు ఎక్కడ చర్యలు తీసుకున్నట్టు, విచారణ జరిగినట్లు దాఖలాలు లేవన్నారు. క్వారీ నడపడమే ఏజెన్సీ నిబంధనలు ప్రకారం విరుద్ధమైతే ఆ క్వారీలో పోలీస్ శాఖ, ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా బాంబులు పెట్టి కొండలను పేలుస్తున్నారని, దీని మూలాన నరసాపురం గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. నరసాపురంలో పలు ఇళ్ళు బీటలు వారాయని తెలిపారు. కనీసం బాంబులు పెట్టేముందు ఎటువంటి సంకేతాలు, ఎటువంటి ముందస్తు హెచ్చరికలు చేయకుండా బాంబులు పేలుస్తున్నారని, దీని



మూలాన పొలం పనులకు వెళ్లేవారు, పశువుల కాపరిగా వెళ్లేవారు నిత్యం ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ఉంటున్నారని, నర్సాపురం గ్రామంలోను రాళ్లు పడుతున్నాయని ఆయన తెలియజేశారు. మొదట్లో కొంతమందిని భయపెట్టా రని, చివరికి గ్రామస్తులను ఏమి చేయలేక డబ్బులు ఇస్తామని ప్రలోభాలు పెడుతున్నారని ఆయన తెలియజేశారు. ఇంత జరుగుతున్న విచారణకు ఆదేశించిన ఐటిడిఏ అధికారులు దీనిపై పట్టించుకోకుంటే ఇంకెవరు ఆదివాసులకు న్యాయం చేస్తారని ఆయన ప్రశ్నించారు. సబ్ కలెక్టర్, మైనింగ్ ఏడి ని పంపించి సంయుక్త దర్యాప్తు చేయిస్తానన్న ఐటిడిఏ పిఓ మాటలు ఉత్తిత్తి మాటలు అని విమర్శించారు. రంపచోడవరం నియోజకవర్గంలో పదుల కొద్దీ అక్రమ మైనింగ్ నడుస్తున్నాయని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా నరసాపురం మైనింగ్ పైనే చర్యలు తీసుకోలేని అధికారులు ఇక మిగిలిన క్వారీలపై, మైనింగ్‌పై ఎటువంటి చర్యలు తీసుకుంటారని ఆయన ప్రశ్నించారు. ఫిర్యాదులు చేయడం వలన అక్రమదారులకే వరంగా మారుతుంది తప్ప బాధితులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇక ప్రజా పోరాటం ద్వారానే తేల్చుకుంటామని ఆయన హెచ్చరించారు.

## కానూరు అగ్రహారం రైతుల ప్రధాన సమస్య 22 ఏను త్వరలో పరిష్కరిస్తా

**– మంత్రి కందుల దుర్గేష్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు అగ్రహారం గ్రామంలో శ్రీ కృష్ణ దేవరాయ కాపు ఐక్యత సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ప్రజా విరాళములతో (అంచనా విలువ 15 లక్షలు) నిర్మిస్తున్న శ్రీ కృష్ణ దేవరాయ, శ్రీ వంగవీటి మోహన రంగా గార్ల జంట విగ్రహాలను మరియు మండపాన్ని జూలై 19వ తేదీ శనివారం ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పరిశీలించి ఆనందం వ్యక్తంచేశారు.అనంతరం గ్రామ రైతుల ప్రధాన సమస్య అయిన 22 ఏ జాబితా సమస్య గురించి మంత్రికి వివరించగా రైతులసమస్యపై వెంటనే స్పందించి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతితో ఇప్పుడే మాట్లాడతానన్నారు. గ్రామంలో పూర్తి చేసిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల గురించి మరియు ఇప్పటికే మంజూరైన పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనలు గురించి కూట మి నాయకులు వివరించగా మంత్రి కందుల దుర్గేష్ సానుకూలంగా స్పందించారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు అవగాహన ర్యాలీ





**చింతూరు, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్–ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు ప్లకార్డులు, నినాదాలతో ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.రత్న మాణిక్యం ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై కీలక సందేశాన్ని ఇచ్చారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలిసేందుకు శతాబ్దాలు పడతాయి. అవి నేల, నీరు, వాతావరణాన్ని కలుషితం చేస్తాయి. విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటినుంచి ఈ విషయాన్ని తెలుసుకొని ప్లాస్టిక్ వినియోగాన్ని విడనాడాలన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మరియు మెయిన్ రోడ్‌లో పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.సాయికుమార్, సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు, ఎస్.అప్పన్నమ్మ, జి.హారతి, కె.శకుంతల, కె.శైలజ, ఎం.నాగ మోహన్ రావు, బి.శ్రీనివాస రావు, ఆర్.మౌనిక, పి.మౌనిక, ఎన్.వి.వి. ఎస్.ఎన్.మూర్తి, సంగం నాయుడు, శీనయ్య, సుబ్బారావు, కన్నయ్య విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కడియపులంక ముసలమ్మ ఆలయ దర్శనంతో ఆర్టీసీకి ఆదాయం

**– రావులపాలెం డిపో మేనేజర్ కుమార్**



**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** "ఆషాడ మాసం అష్ట దేవీల దర్శనం" పేరుతో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయడం లాభ దాయకం గా ఉందని, అందులో కడియం మండలం కడియపులంక శ్రీ పుంతలో ముసలమ్మవారి ఆలయ దర్శనం ఎంతో కీలకంగా మారిందని రావులపాలెం ఆర్టీసీ డిపో మేనేజర్ వై.వి. కుమార్, అసిస్టెంట్ మేనే జర్ అచ్యుతాంబలు తెలిపారు. ఆషాఢ మాసం ఆఖరి శుక్రవారం కావడంతో పది బస్సుల్లో భక్తులు ఈ అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులతో పాటు ఈ ఆర్టీసీ అధికారులు కూడా ఈ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆలయాల దర్శనంలో చివరగా శ్రీ పుంతలో ముసలమ్మవారి దర్శనం ఉందని ఇక్కడ ఆలయ నిర్వాహకులు భక్తులను ఎంతగానో ఆదరించార న్నారు. రాత్రి పది దాటిన తర్వాత ఇక్కడకు బస్సుల్లో భక్తులు వచ్చినప్పటికీ ఆ సమయంలో అమ్మవారి దర్శనంతో పాటు టిఫిన్లు ఏర్పాటు చేయడం ద్వారా భక్తుల ఆదరాభిమానాలు చూరగొన్నార న్నారు. వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు ఈ ఆలయం గురించి ప్రత్యేకంగా చెప్పారని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఆధ్యాత్మిక క్షేత్రాలకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయడంలో రావులపాలెం ఆర్టీసీ డిపో ముందంజలో ఉందని వివరించారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యం

**– “ప్లాస్టిక్ వద్దు కాటనే ముద్దు”– “ప్లాస్టిక్ భూతం, పర్యావరణానికి హాని” – జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించడానికి ప్రజలంతా కలిసి రావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర (ఎస్ఏఎస్ఏ) కార్యక్రమంలో భాగంగా శనివారం రాజమహేంద్రవరంలోని వైజంక్షన్ నుంచి సుబ్రహ్మణ్యం మైదానం వరకు జరిగిన “ప్లాస్టిక్ వాడకాన్ని ఆపేద్దాం” ర్యాలీని కలెక్టర్ జెండాఊపిప్రారంభించారు. ఈసందర్భంగాకలెక్టర్ పిప్రశాంతి మాట్లాడుతూ .... ప్రతినెల ఒక్కోథీమ్‌తో కార్యక్రమం ఎస్ఎఎస్ఎ కార్యక్రమాన్ని చేపడు తున్నామన్నారు. జూలై నెలలో “ప్లాస్టిక్ వాడకాన్ని ఆపేద్దాం”అనే ఇతివృత్తంతో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పర్యావరణానికి సంబంధించి జరిగే అనర్ధాలుపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టినా,ప్లాస్టిక్ వినియోగాన్నిఆశించిన మేర తగ్గించలేక పోతున్నామన్నారు. ఇకనైనా ఈ అంశంపై ప్రతిఒక్కరూ దృష్టి సారించాలని కోరారు.ప్రజల భాగస్వామ్యంతోనే ఇటువంటి కార్యక్రమాలు విజయ వంతమవుతుంద న్నారు చెప్పారు. బయటికి వెళ్ళేటప్పుడు ప్లాస్టిక్ కవర్లు కాక జ్యూట్ బ్యాగులను, కాటన్ బ్యాగులను వెంట తీసుకువెళ్లాలని ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్న వారిపై రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ తనిఖీలు నిర్వహించి, జరిమానాలు విధిస్తోందని చెప్పారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా రూపొందించిన వస్తువులను మెప్మా ద్వారా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఇటీవల రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు స్వచ్ఛ సర్వేక్షణ అవార్డు లభించిందని, ఈ అవార్డు మనకి రావడంతో మన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. స్వచ్ఛత విషయంలో ప్రమాణాలు మరింతగా పెరిగేలా ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు.మన ఇంటిని శుభ్రంగా ఉంచుకున్నట్లుగానే నగరాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.వి. రామలింగేశ్వర్ మాట్లాడుతూ... ప్రజలు ప్లాస్టిక్ కవర్లు వినియోగించ కుండా వెనక్కి తిరిగి ఇచ్చేస్తే వారికి నగరపాలక సంస్థ ప్రోత్సాహక బహుమతిని అందజేస్తుందని చెప్పారు. దీనికోసం జాంపేట జంక్షన్, వి ఎల్ పురం, దానవాయి పేటలో ప్రత్యేక ఔట్లెట్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వివిధ శాఖల సిబ్బంది “ప్లాస్టిక్ వద్దు కాటనే ముద్దు”, “ప్లాస్టిక్ భూతం, పర్యావరణ హాని” అనే నినాదాలతో రూపొందించిన ప్లకార్డులను చేబూని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యాక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.వి. రామలింగేశ్వర్ ఆర్ ఎం సి ఆరోగ్యాధికారిణి డా వి. వినూత్న, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల సంక్షేమానికి కృషి

**– కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనసేన పార్టీ పట్ల మత్స్యకారులకు ఎనలేని ఆదరణ ఉందని, కాకినాడ జిల్లాలో మత్స్యకారుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. తొండంగి మండలంలో మత్స్యకార గ్రామమైన ఎల్లయ్యపేటలో సామాజిక భవనానికి ఎంపీలాడ్స్ నిధులు రూ.40 లక్షలు కేటాయించిన సందర్భంగా మత్స్యకార సంఘాల నాయకులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. వేట విరామ సమయంలో మత్స్యకార కుటుంబాలకు ఆదుకునేందుకు మత్స్యకార భరోసా పథకం కింద కుటుంబానికి రూ.20 వేలు అందిస్తున్నామని తెలిపారు. కాకినాడ జిల్లాలో అర్హత కల్గిన 24,769 మంది లబ్ధిదారులకు 20 వేల చొప్పున 49.53 కోట్లు అందించామని తెలిపారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కోతకు గురవుతున్న ఉప్పాడ తీర ప్రాంతాన్ని రక్షించేందుకు శాశ్వత ప్రాతిపదికన రూ.323 కోట్లతో రక్షణ గోడ నిర్మించేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసిందన్నారు. కాకినాడ జిల్లాలో మత్స్యకార గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లయ్యపేట గ్రామస్తులు విజ్ఞప్తి మేరకు ఎంపీ లాడ్స్ నిధులతో గ్రామంలో నిర్మించనున్న సామాజిక భవనానికి అదనపు నిధులు మంజూరు చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

# ఒక నాయకుడితో ఉంటూ వేరే నాయకుడితో పనిచేయించుకోవడం మీ సంస్కృతి

**– ప్రజారాజ్యంలో మెజార్టీ తెస్తే మొన్న ఎన్నికల్లో ఎందుకు మెజార్టీ రాలేదు**
**– వైసీపీ నాయకుడు గణేష్ రాజాపై నిప్పులు చెరిగిన టీడీపీ నేత బొదిరెడ్ల సుబ్బారావు**



**కిర్లంపూడి,మేజర్‌న్యూస్ :** సమయంలో రామవరం నుంచి మెజార్టీ రావడానికి కారణం తానేనని చెపుతున్న రావుల గణేష్ రాజా మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ఎందుకు మెజార్టీ తేలేకపోయావని కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొదిరెడ్ల సుబ్బారావు ప్రశ్నించారు. కిర్లంపూడి మండలం కృష్ణవరంలో గ్రామంలో ఆయన స్వగృహంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో సుబ్బారావు మాట్లాడుతూ 2009లో ప్రజారాజ్యం సమయంలో రావుల గణేష్ రాజా ఒక్కడే రామవరం గ్రామం నుంచి ఉన్నాడా ఇంకా ఎవరూ నాయకులు పార్టీలో లేరా అని ప్రశ్నించారు. రాజకీయంగా గెలుపు ఓటములు సహజమని అప్పుడు మెజార్టీ నా వల్లే వచ్చిందని చెప్పడం కరెక్ట్ కాదని అదే నీ వల్ల వస్తే మొన్న జరిగిన ఎన్నికల్లో వైసీపీకి ఎందుకు రాలేదో తెలుసుకో అన్నారు. ఐరన్ షాపు వాడి దగ్గర స్టీల్ అమ్మినట్లు వీడియో పెట్టారని తాను సబ్ కాంట్రాక్టర్ గా పనిచేశానని మేము పెట్టుబడులు పెట్టి చేసిన పనికి డబ్బులు ఇవ్వలేదని వాళ్లు వేలంపాట పెట్టేసే స్థితికి వస్తే కంపెనీ వాళ్లు చెప్తే అక్కడున్న మెటీరియల్ అమ్మడం జరిగిందని స్పష్టం చేశారు. వాళ్లకు చెప్పకుండాపోతే మాపై కేసు పెడతారు కదా అప్పుడు మీ వైసీపీ ప్రభుత్వమే కదా ఉందని ప్రశ్నించారు. అంతేకాని గంజాయి, డ్రగ్స్ వ్యాపారం చేయడంలేదని 420, సన్నాసులు అనడానికి ఎవరూ సరిపోరన్నారు. ఒక నాయకుడి దగ్గర ఉంటూ వేరే నాయకుడితో పనిచేయించుకున్న వారిని సన్నాసులు అంటారో, 420 అంటారో మీరు తెలుసుకోండి అన్నారు. మేము ఒకే నాయకుడిని నమ్ముకున్నామని మా నాయకుడు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ అని వారి బాటలోనే అడుగులు వేస్తామన్నారు. తాము తమ నాయకుడితోనే ఉంటే వేరే నాయకుడితో పనిచేయించుకోమని అది మా సంస్కారం కాదని మా నాయకుడు అది మాకు నేర్పలేదన్నారు. మా నాయకత్వం మీద మాకు అంత నమ్మకం ఉందన్నారు. కృష్ణవరం సర్పంచ్ భర్త గోపీనాధ్ సొసైటీలో గోల్ మాల్ చేశారని అది మీడియాలో సైతం వచ్చిందని దీన్ని ఏమనాలి 420 అనాలా, సన్నాసులు అనాలా అని ప్రశ్నించారు. మీ వైసీపీ ప్రభుత్వంలో కృష్ణవరం గ్రామంలో సర్పంచ్ భర్త ఆధ్వర్యంలో పింఛన్ దారుల నుంచి పండగ మామూళ్ల పేరిట డబ్బులు వసూలు చేయడం వాస్తవమని వీటి కోసం మీ నాయకులను అడిగి తెలుసుకోవాలన్నారు. తాము ఎప్పుడూ గ్రామాభివృద్ధికి ముందుంటామన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక ఒక ట్రాక్టర్ కూడా బయటకు రాని పరిస్థితి ఉందని కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు ఏ పార్టీ నాయకులైనా ఇసుక స్వేచ్ఛగా తోలుకుంటున్నారన్నారు. మా ప్రభుత్వంలో అందరూ బ్రతకాలనేది మా ఉద్దేశ్యమన్నారు. తన స్థాయి కోసం అస్తమాను చెప్పాల్సిన అవసరం లేదని నేనెప్పుడూ జ్యోతుల నెహ్రూతోనే పనిచేశానని పంతం కుటుంబం నుంచి రాజకీయాల్లో ఉన్నామని తన స్థాయి తెలుసుకోండి అని సుబ్బారావు పేర్కొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న డా.సరిత రెడ్డి







**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని ఆషాఢ మాస జాతర మహోత్సవాల సందర్భంగా శనివారం హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా. ఎ.సరితారెడ్డి బంధుమిత్ర సమేతంగా శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం, అమ్మవారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, విరుపాక్ష ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వేదవతి, కుసుమ, పద్మజ, సరిత, బాల సుబ్బారెడ్డి, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బాలికల కాలేజ్ హాస్టల్‌లో మెడికల్ క్యాంప్

**– పాల్గొన్న వైద్యులు – విద్యార్థులకు పరీక్షలు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని స్థానిక సుధాకాలనీలో ఉన్న ప్రభుత్వ బాలికల కాలేజ్ హాస్టల్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దాపురం డివిజన్ మెడికల్ ఆఫీసర్ డా.ప్రశాంతి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా హాస్టల్‌లో ఉన్న విద్యార్థినిలకు రక్తపరీక్షలు, జ్వరం, తదితర పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు మందులు అందజేసి, ప్రస్తుత సీజన్‌లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ మెడికల్ క్యాంప్ నందు డా.ఎల్.అనూషరాయ్, డా.రాజేష్‌లు, వైద్య సిబ్బంది వైద్యసేవలు నిర్వహించారు.

## శృంగార వల్లభ సామి వారిని దర్శించుకున్న భక్తులు

**– వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్య నిర్వాణాధికారి వడ్డి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,48 ,230/–, అన్నదాన విరాళాల ద్వారా రూ.72,997/–లు, కేశఖండన ద్వారా రూ.4,240/–, తులాభారం ద్వారా రూ.200/– లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.23,730/–, స్వామి వారి కానుక ద్వారా రూ.1282/– మొత్తం రూ.2,50, 679/–లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు.

వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది.అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.ఈకార్యక్రమంలో వేద పండితులు, ఆలయ సిబ్బందికృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.